

‘విశ్వావసు’కు స్వాగతం

ఆలయాల్లో పంచాంగ శ్రవణం ● ఘనంగా తెలుగు నూతన సంవత్సరాన్ని స్వాగతించిన ప్రజలు ● షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారీ

తెలుగు వారి మొదటి పండుగ ఉగాదిని విశ్వావసు నామ సంవత్సరంగా పిలుస్తూ అదివారం ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు సుభిక్షంగా, సుఖశాంతులతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయాల్లో అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఇళ్లల్లో పూజలు చేసి, ఉగాది పచ్చడిని తయారు చేసి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులకు పంచారు. పండుగ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. సాయంత్రం పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. స్థానికులు రాశుల ప్రకారం పేర్లతో తమ జాతకం ఎలా ఉంటుదోనని అర్చకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పశువులను శుభ్రపరిచి పసుపు, కుంకుమలతో అలంకరించి, ఏరువాక సాగారు. – సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెంటౌన్‌: గణేష్‌ టెంపుల్‌లో ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని


జూలూరుపాడు: భేతాళపాడులో ఏరువాక..


కొత్తగూడెంటౌన్‌: శ్రీపాండురంగ భజన మందిరంలో..


సింగరేణి(కొత్తగూడెం): శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రం పఠిస్తున్న వెంకటసుబ్రహ్మణ్యశర్మ


పాల్వంచ: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు


జూలూరుపాడులో పశువులను పూజిస్తున్న రైతు కుటుంబం


సుజాతనగర్‌లో ఉగాది పచ్చడి చేస్తున్న మహిళ


కొత్తగూడెంటౌన్‌: గణేష్‌ టెంపుల్‌లో పంచాంగ శ్రవణం చేస్తున్న రాధాకృష్ణ శర్మ


టేకులపల్లి: రామాలయంలో పంచాంగ శ్రవణం


ఇల్లెందు: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మి దంపతులు


సుజాతనగర్‌: చెన్నకేశవ స్వామి ఆలయంలో మామిడి తోరణాలు కడుతున్న భక్తులు


ఇల్లెందురూరల్‌: సుభాష్‌నగర్‌ రామాలయంలో పంచాగం వింటున్న ప్రజలు


పాల్వంచరూరల్‌: లక్ష్మీదేవిపల్లిలోని సాయిబాబా ఆలయంలో...


జూలూరుపాడు: కాకర్ల శ్రీవేణుగోపాల ఆలయంలో..


కొత్తగూడెంటౌన్‌: గణేష్‌ టెంపుల్‌లో...

క్లుప్తంగా

ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌ విందు


మసీదులో ఇఫ్తార్‌ చేస్తున్న ముస్లింలు

టేకులపల్లి: ప్రతీ సంవత్సరం ప్రభుత్వం తరఫున ముస్లింలకు ఇస్తున్న ఇఫ్తార్‌ విందును ఆదివారం ఏర్పాటు చేశారు. టేకులపల్లి బైతుల్లా మసీదులో అధికారికంగా ఏర్పాటు చేసిన చివరి ఇఫ్తార్‌ విందు కార్యక్రమాన్ని ముస్లింలు స్వీకరించారు. సోమవారం నమాజ్‌ కార్యక్రమానికి ముస్లింలు సకాలంలో హాజరు కావాలని మతపెద్దలు ప్రకటించారు.

ఇఫ్తార్‌కు హాజరైన ఎమ్మెల్యే


శుభాకాంక్షలు చెబుతున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌ నాయక్‌

జూలూరుపాడు: మండల కేంద్రంలోని జామా మసీదులో ఆదివారం రాత్రి జరిగిన ముస్లింల ఇఫ్తార్‌ వేడుకలకు వైరా ఎమ్మెల్యే మాలోత్‌ రాందాస్‌ నాయక్‌ హాజరయ్యారు. ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముస్లింలకు ఎమ్మెల్యే ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేసి, రంజాన్‌ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్‌ మంగీలాల్‌ నాయక్‌, దుద్దుకూరి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

కోలా డ్రింక్స్‌పై అవగాహన


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చుంచుపల్లి: జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్‌ సిటిజన్స్‌ అసోసియేషన్‌ విద్యానగర్‌ భవనంలో ఆదివారం కోలా డ్రింక్స్‌ మానేద్దాం.. సహజ పానియాలు తాగుదాం.. అంశంపై అవగాహన కల్పించారు. కోలా డ్రింక్స్‌ వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, సహజ పానీయాలు వల్ల కలిగే లాభాలను వివరించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. అసోసియేషన్‌ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు మండవ సుబ్బారావు, సురేష్‌ కుమార్‌, వీరభద్రం, మోహన్‌రావు, తిరుపాలు, కామేశ్వరరావు, ధర్మారావు, సీతారామ శాస్త్రి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

జూలూరుపాడు: పాస్టర్‌ ప్రవీణ్‌ పగడాల మృతికి సంతాపం తెలియజేస్తూ ఆదివారం మండల పాస్టర్స్‌ ఫెలోషిప్‌ ఆధ్వర్యంలో క్రైస్తవులు జూలూరుపాడులో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్‌ ఫెలోషిప్‌ అధ్యక్షుడు కబీర్‌ దాస్‌ మాట్లాడుతూ.. పాస్టర్‌ ప్రవీణ్‌ మృతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, వాస్తవాలను బయటపెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విన్నవించారు. కార్యక్రమంలో పాస్టర్స్‌ ఫెలోషిప్‌ మండల కార్యదర్శి ఎస్‌.శుభాకర్‌, పి.మహేష్‌ విక్టర్‌, బి.బిచ్చు నాయక్‌, వి.ఎలీషా, వి.నతానియేల్‌ రాజ్‌, పి.నిరీక్షణ్‌ కుమార్‌, ఎబినేజర్‌, పాల్సన్‌ విశ్వాసరావు, జి.ఇస్సాక్‌, శ్రీకాంత్‌, కిరణ్‌, పాల్‌, సత్యవర్ధన్‌, జాన్‌ పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి


ప్రవీణ్‌ మృతికి చర్చిలో సంతాపం తెలుపుతున్న క్రైస్తవులు

టేకులపల్లి: పాస్టర్‌ ప్రవీణ్‌ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని టేకులపల్లి మండల పాస్టర్‌ ఫెలోషిప్‌ కమిటీ వైస్‌ ప్రెసిడెంట్‌ జి.రాజురామ్‌ చందర్‌ డిమాండ్‌ చేశారు. ఆదివారం వాగొడ్డు తండాలోని పెంతెకొస్తు ప్రార్థనా మందిరంలో ప్రవీణ్‌ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. టి.బోయాజ్‌, కనకరాజు, చంద్రయ్య, కోటేష్‌, నరేష్‌, కృష్ణ, జెర్మియా, విష్ణు, యువరాజ్‌, హర్ష, సోనీ, అరుణ, విజయశాంతి, మణి అమ్మ, భారతి, అవనిజ, భాను, సరూప, లుదియా పాల్గొన్నారు.

జూనియర్‌ కాలేజీలు ఏర్పాటు చేయండి..

టేకులపల్లి: గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ పరిధిలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలల్లో జూనియర్‌ కాలేజీలు ఏర్పాటు చేయాలని ఫిజికల్‌ ఎడ్యుకేషన్‌ టీచర్స్‌ యూనియన్‌ (పేటా) రాష్ట్ర అధ్యక్షుడు, గంగారం ఆశ్రమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బుగ్గ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం మాట్లాడుతూ... ఇటీవల స్పోర్ట్స్‌ ఆఫీసర్‌ బొల్లి గోపాల్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి గిరిజన ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. 1970లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఐటీడీఏలను ఏర్పాటు చేశారని అప్పటి నుంచి ఐటీడీఏల పరిధిలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. ఈ మధ్యకాలంలో వచ్చిన కేజీబీవీ, కొత్తగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో జూనియర్‌ కాలేజీలు ఏర్పాటు చేశారు కానీ, ఆశ్రమ పాఠశాలల్లో జూనియర్‌ కాలేజీలు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలలో మెరిట్‌ విద్యార్థులను తీసుకుంటున్న తరుణంలో అతి తక్కువ మంది గిరిజన విద్యార్థులకు కళాశాలలో అవకాశం లభిస్తోందని వాపోయారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ, గిరిజన విద్యార్థులు పదో తరగతి తరువాత ఎక్కువ మంది చదువు మానేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఆదివాసీ, గిరిజన విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరారు.

ఆలయ కమిటీలో స్థానం కల్పించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్‌: పెద్దమ్మతల్లి ఆలయ కమిటీలో స్థానికులకు 50శాతం అవకాశం కల్పించాలని కోరుతూ ఆదివారం పెద్దమ్మతల్లి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కేశవాపురం, జగన్నాథపురం గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. గంధం నర్సింహారావు, కొండం పుల్లయ్య, బాదర్ల నాగేశ్వరరావు, బ్రహ్మాచారి, కామాచారి, గంధం సతీష్‌, ఆజ్మీరా రమేష్‌, నాగేష్‌, ఉదయ్‌, నరేష్‌, సత్యనారాయణ, రాకేష్‌, కుమార్‌, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోండి..


కొత్తగూడెంఅర్బన్‌: కొత్తగూడెం మున్సిపాలిటీలోని ప్రజలు వారి ఆస్తి పన్నులు, పంపు బిల్లులను చెల్లించుటకు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌ కమిషనర్‌ సుజాత ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. సోమవారం రంజాన్‌ పండుగ సందర్భంగా సెలవు ఉన్నప్పటికీ మున్సిపల్‌ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఆయా కౌంటర్లలో బిల్లులు, ట్రేడ్‌ లైసెన్స్‌లు చెల్లించి మున్సిపల్‌ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

మంత్రిని కలిసిన ప్రజా సంఘాల నాయకులు


మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

జూలూరుపాడు: మండల కేంద్రం జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి నాయకులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఉప మార్కెట్‌ యార్డులో పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు, హమాలీలు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల్లో శాశ్వత వ్యవసాయ మార్కెట్‌ నిర్మించాలని కోరారు. స్పందించిన మంత్రి శాశ్వత మార్కెట్‌ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బానోత్‌ ధర్మా, గుగులోత్‌ కేశవ్‌ నాయక్‌, లకావత్‌ నాగేశ్వరరావు, బానోత్‌ మధు, భూక్యా శివ, భూక్యా శంకర్‌, బానోత్‌ నాగేశ్వరరావు, హమాలీ మేస్త్రీలు గత్తం బాబూరావు, పోతురాజు బోడయ్య, జాను, ఇల్లంగి సుందర్‌రావు, వల్లమల్ల చంద్రయ్య, నరసింహారావు, ప్రతాప్‌ పాల్గొన్నారు.

రేపు విలీన సభ


మాట్లాడుతున్న ఉపేందర్‌

ఇల్లెందురూరల్‌: మహబూబాబాద్‌ జిల్లా కేంద్రంలో ఏప్రిల్‌ 1న ఇఫ్టూ అనుబంధ భవన నిర్మాణ కార్మికుల సంఘం విలీన మహాసభ జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకుడు రావూరి ఉపేందర్‌ పిలుపునిచ్చారు. మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామంలో విలీన సభ ప్రచార పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలని కోరారు. సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్‌ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు.

పేద పిల్లలకు దుస్తులు పంపిణీ


దుస్తులు అందజేస్తున్న దృశ్యం

ఇల్లెందు: ఆర్యవైశ్య, వాసవీ క్లబ్‌ ఆధ్వర్యంలో పట్టణంలోని స్టేషన్‌ బస్తీలో 30 మంది పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా అక్కడి సాయి బాబా ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద పిల్లలకు దుస్తులు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం నేతలు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, పుల్లూరి సతీష్‌కుమార్‌, మధు, రాజశేఖర్‌, చంద్రశేఖర్‌, తాటిపల్లి సుబ్బారావు, అనుబాబు, కటకం సత్యనారాయణ,జి. కృష్ణ,కటకం సుమన్‌లతో పాటు వాసవీ క్లబ్‌ అధ్యక్షులు బి. రవికిరణ్‌, సత్యేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి బోనాలు


ఆలయం వద్ద భక్తుల సందడి

ఇల్లెందురూరల్‌: మండలంలోని సువర్ణాపురం గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు. సువర్ణాపురం, లచ్చగూడెం, మామిడిగుండాల గ్రామాలకు చెందిన భక్తులు పెద్దమ్మతల్లి ఆలయానికి బోనాలతో తరలివచ్చారు. అమ్మవారికి పూజ చేసి మొక్కులు చెల్లించుకొని బోనాలను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామపెద్దలు ముక్తి హనుమంతు, వేణు, ఈసం కృష్ణ, బొల్లెం శ్రీను, గుంటి కృష్ణ, కొడెం వెంకటేశ్వర్లు, ఎట్టి రమేష్‌, జిగట వీరస్వామి, ఈసం బొజ్జయ్య, సంజీవరెడ్డి, ప్రతాప్‌, కొడెం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు పంపిణీ


ప్రయాణికులకు తాగునీరు అందజేస్తున్న చారి

పాల్వంచ: పట్టణంలోని బీసీఎం రోడ్డులోని వీరభద్ర బైక్‌ వాటర్‌ సర్వీసింగ్‌ సెంటర్‌ నిర్వాహకుడు వీవీఆర్‌ చారి తన సర్వీసింగ్‌ సెంటర్‌ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఆదివారం వచ్చిపోయే బాటసారులు, వాహనదారులకు చల్లటి తాగునీటిని అందజేశారు.

ఉగాది వేడుకలకు ‘సింగరేణి’ దూరం

సింగరేణి(కొత్తగూడెం): కార్పొరేట్‌ ఏరియాలో కానీ, సింగరేణి కార్యాలయంలో కానీ ఆదివారం ఉగాది వేడుకలు కానరాలేదు. తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద పండుగ ఉగాది వేడుకులు చేయకపోవడం గర్హనీయం. ఇదిలా ఉండగా, మార్చి 2న ఆదివారం అయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ మాజీ స్పీకర్‌ శ్రీపాదరావు జయంతి వేడుకలు కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇలాంటి సమయంలో ఉగాది వేడుకలు నిర్వహించక పోవడంతో హిందూ పండుగలపై అధికారులకు ఎంత శ్రద్ధ ఉందోనని, అంటే ఎవరైనా మంత్రి చెబితే చేస్తారా... అని పలువురు కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ సంప్రదాయం, సంస్కృతిని కాపాడేందుకు అన్ని పండుగలు సింగరేణిలో నిర్వహించాలని కార్మికులు కోరుతున్నారు.

రంజాన్‌ తోఫా పంపిణీ


పాల్వంచ: తోఫా అందజేస్తున్న సాబీర్‌ పాషా

పాల్వంచ: రంజాన్‌ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్‌ పండుగ తోఫా అందించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌ పాషా అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 200 మంది పేద ముస్లింలకు పండుగ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్‌ పాషా మాట్లాడారు. టీఎన్‌ఆర్‌ ట్రస్ట్‌ చైర్మన్‌ తాండ్ర వెంకటేశ్వరరావు, అతని స్నేహితులు ఖాజీమ్‌ అలీ తోఫా పంపిణీకి సహకారాన్ని అందించడం అభినందనీయం అన్నారు. ప్రతీఒక్కరు కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను జరుపుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్‌, ఉప్పుశెట్టి రాహుల్‌, బండి నాగేశ్వరరావు, ఎండీ ఇస్లాం, యూసుఫ్‌, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావ్‌, నిమ్మల రాంబాబు, ఎండీ గౌస్‌, బీవీ సత్యనారాయణ, వైఎస్‌ గిరి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్‌: కొత్తగూడెంలోని ఫ్రెండ్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రంజాన్‌ పండుగను పురస్కరించుకొని నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీకాంత్‌, గౌతమ్‌, అయినీ మన్నా పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ఇల్లెందురూరల్‌: రంజాన్‌ పురస్కరించుకొని మండలంలోని మొండితోగు గ్రామంలో రొంపేడు పెట్రోల్‌ బంక్‌ మేనేజర్‌ అజహర్‌ ఆదివారం నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. గ్రామంలో ఐదు నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసుకొని వారికి రెండు నెలలకు సరిపడా అవసరమైన సామగ్రిని అజహర్‌ తన పిల్లలు అజీజ్‌, అమైర శాన్వాజ్‌ చేతుల మీదుగా ఇప్పించారు.

రంజాన్‌ ప్రార్థనలకు ఈద్గాలు సిద్ధం


ఈద్గా వద్ద ప్రార్థనల ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారాయణ

ఇల్లెందు: ముస్లిం పవిత్ర పండుగ రంజాన్‌ కోసం అన్ని ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం మున్సిపల్‌ కమిషనర్‌ శ్రీకాంత్‌ తన సిబ్బందితో కలిసి ఈద్గాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం జరగనున్న రంజాన్‌ పండుగకు ఈద్గాల వద్ద చెత్త తొలగించి, గుంతలు పూడ్చి నీటి సదుపాయం కల్పించారు. టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. ఆంబజార్‌, ఇందిరానగర్‌, మార్కెట్‌ యార్డు, స్టేషన్‌ బస్తీ, కొత్త కాలనీలో మజీద్‌ను సందర్శించి పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా ప్రతీరోజు పనులు పూర్తి చేసిన తర్వాత వాటర్‌ క్యూరింగ్‌ చేపట్టాలని సూచించారు.

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

ఉగాది, రంజాన్‌ పండుగ సందర్భంగా హిందూ, ముస్లింలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ బానోతు రాంబాబు, కాంగ్రెస్‌ పట్టణ, మండల అధ్యక్షులు దానియేల్‌, సైదులు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్‌, మాజీ మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ మడత వెంకట్‌ గౌడ్‌, పులిగళ్ల మాధవరావు, బాస శ్రీనివాస్‌ శుభాకాంక్షలు తెలిపారు.

‘సింగరేణి’లో కెరీర్‌ కౌన్సెలింగ్‌

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణి ఎడ్యుకేషన్‌ సొసైటీలోని ప్రతీ పాఠశాల, కళాశాలలో కెరీర్‌ కౌన్సెలింగ్‌ సెల్‌ ఏర్పాటు చేయనున్నామని సింగరేణి ఎడ్యుకేషన్‌ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌ఎస్‌సీ, ఇంటర్మీడియట్‌, పాలిటెక్నిక్‌, డిగ్రీ తరువాత ఏమి చదవాలనే దానిపై విద్యార్థులకు చాలా సందేహాలు ఉంటాయని వాటి నివృత్తి కోసం ఈ కౌన్సెలింగ్‌ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారికి కొన్ని సార్లు స్పష్టత, సరైన మార్గదర్శకత్వం ఉండకపోవచ్చని ఇది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు. సింగరేణి ఎడ్యుకేషనల్‌ సొసైటీ నిర్వహిస్తున్న అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాలల్లోని లెక్చరర్లకు సీఎండీ సూచనల మేరకు మద్రాస్‌ ఐఐటీ నుంచి కెరీర్‌ కౌన్సెలింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.